వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 18 ఆగష్టు 2025

## నిండు కుండను తలపిస్తున్న పింఛ ప్రాజెక్టు

సుండుపల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త :



మండల పరిధిలోని పింఛ ఆదినారాయణ రెడ్డి ప్రాజెక్టు నిండుకుండలా ఉందని ప్రస్తుతం 999.45 అడుగుల నీటిమట్టం ఉన్నట్లు నీటిపారుదల శాఖ ఏఈ నాగేంద్ర నాయక్ తెలిపారు. కురుస్తున్న వర్షాలకు పింఛ ప్రాజెక్టు ప్రస్తుతం 316. 985 ఎం సి ఎఫ్ టిల నీరు ఉందని 204 క్యూసెక్కుల నీరు ఇన్ఫ్లో ఉండగా 48 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లో ఉందని ఆయన తెలియజేశారు ఎగువ ప్రాంతాల నుండి వరద నీరు అధికంగా వస్తుందని త్వరలో పింఛ ప్రాజెక్టు నిండేందుకు అవకాశమున్నట్లు ఆయన తెలియజేశారు. పింఛ ప్రాజెక్టు కుడి కాలువ 18 క్యూసెక్కులు నీరు విడుదల చేయగా ఎడమ కాలువలకు 25 క్యూసెక్కులు నీరు విడుదల చేసినట్టు ఆయన తెలియజేశారు.

## పింఛ నీరు దిగువకు విడుదల

సుండుపల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త :



అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ సోమవారం సుండుపల్లి మండలంలోని పింఛా ప్రాజెక్టు నిండడంతో సోమవారం ప్రాజెక్టు నుండి నీటిని దిగువకు విడుదల చేయనున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్ప ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు జగన్మోహన్ రాజు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నట్లు తెలిపారు. కూటమి నాయకులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

### కూటమి ప్రభుత్వ పాలనలో

# అభివృద్ధికి అడ్డులేదు.. సంక్షేమానికి తిరుగులేదు...

స్వగ్రామం ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి...





రాయచోటి పట్టణం, ఆగస్టు 17 ప్రభాతవార్త :

ఆదివారం రోజు ఉదయం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన స్వగ్రామం బోరెడ్డిగారిపల్లి లో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సకాలంలో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.అలాగే ప్రజలు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి దుశాలవలు పుష్పగుచ్చంతో సత్కరించి సన్మానించారు..

### ఆర్టీసి కార్మికుల సమస్యల పరిష్కారానికి

# చొరవ చూపండి

రాష్ట్ర రవాణాశాఖామంత్రికి గౌరవ అధ్యక్షులు విన్నవం



మంత్రిని కలిసిన గౌరవ అధ్యక్షులు

మదనపల్లె, ఆగస్టు 17 ప్రభాతవార్త :

ఆర్టీసి కార్మికులు సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని రాష్ట్ర రోడ్డు రవాణాశాఖా మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డికి మదనపల్లె ఆర్టీసి వన్, టూ డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు నాగూర్‌వల్లి(సోయాప్‌శీనా) విన్నవించారు. ఆదివారం ఆయన మంత్రిని కలసి ఆర్టీసి కార్మికుల సమస్యలపై మంత్రికి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసి అభ్యున్నతి కోసం శ్రమిస్తున్న కార్మికుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలన్నారు. ఆర్టీసిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే మదనపల్లెకు మంత్రి విచ్చేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం ఆయనకు శాలువ కప్పి పుష్ప గుచ్చంతో సత్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఆర్టీసి కార్మికుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి చర్యలు తీసుకొంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి నాయకులు గిరీష్‌కుమార్, టెంపర్ రాజేష్, ప్రవీణ్‌రాయల్, కార్మికులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడే....

యలాయపల్లి.. ఆశ్రమానికి వెళ్లే రోడ్డు కుంటలా మారిన వర్షపు నీరు...



ఒబులవారిపల్లి ఆగస్టు 17 ప్రభాతవార్త

ఓబులవారిపల్లి మండలం కడప చెన్నై ప్రధాన రహదారి నుండి ఎల్లాయిపల్లికు వెళ్ళు రోడ్డు వర్షం వస్తే నీటి కుంటల మారి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని అటు బలిసిపల్లి గ్రామస్తులు ఎల్లాయిపల్లి గ్రామస్తులు ఆరోపిస్తున్నారు వర్షం లేనప్పుడు ఎలాగైనా వెళ్లొచ్చని వర్షం వస్తే పెద్ద పెద్ద గుంతలు గా మారి ఆ గొంతులో వరుసపు నీరు ఎక్కువగా నిలవడంతో పాదచారులు నలవాలన్న విద్యార్థులు సైకిల్లో వెళ్లాలన్న ప్రయాణికులు ప్రయాణించాలన్న తన ప్రాణం వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గతంలో కూడా నాయకులు రోడ్డు మరమ్మతులు చేయించి సిసి రోడ్లు వేసేందుకు కంకర ఇసుక తోలి మరమ్మతులు చేశారన్నారు కొన్ని చోట్ల చేపట్టిన సిసి రోడ్లకు బిల్లులు రాక పెండింగ్లో ఉన్నాయనే సమాచారం అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడిపిస్తూ రైల్వే కోడూరు నియోజకవర్గం అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ ప్రజా అవసరాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ అలాగే సబ్సిడీ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కూటమి ప్రభుత్వ న్ని దేనని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి రహదారులలో సిసి రోడ్లు వేయించాలని ఆయా గ్రామ పంచాయతీల ప్రజలు అటు నాయకులను ఇటు అధికారులను కోరుతున్నారు.

## మేధా డిఫెన్స్ అకాడమీలో రాష్ట్రస్థాయి లగోరి క్రీడా




మైదుకూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ మైదుకూరు పట్టణం లో మేధా డిఫెన్స్ అకాడమీ గ్రౌండ్లో రాష్ట్రస్థాయి లగోరి అనే క్రీడా మేధా డిఫెన్స్ అకాడమీ గ్రౌండ్లో నిర్వహించడం జరిగింది అందుకు ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు మాచనూరు సుబ్బరాయుడు, ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది లగోరి రాష్ట్రస్థాయి క్రీడలో కడప జిల్లా క్రీడాకారులు మొదటి బహుమతి సాధించడం జరిగింది వారికి మాచనూరు సుబ్బరాయుడు షీల్డ్ బహుకరించడం జరిగింది.

### నేడు సభాభవన్‌లో

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

**ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి 10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్**

**ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562244437**

**డీఆర్వో విశ్వేశ్వర నాయుడు..**

కడప కలెక్టరేట్, ఆగస్టు 17: ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డీఆర్వో కోరారు.

**సభాభవన్ లో పిజిఆర్ఎస్ నిర్వహణ**

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు ..నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (శిబిళిళీ)" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు.అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు. డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో విజ్ఞప్తి చేశారు.

# విసుగెత్తిపోతున్న ప్రజలు

నత్త నడకన ఆర్ఓబి పనులు



నత్త నడకగా కొనసాగుతున్న ఆర్ఓబి పనులు

పీలేరు ఆగస్టు 17 ప్రభాతవార్త :

పీలేరు పేరు వినగానే వాహనదారులు హడలెత్తిపోతున్నారు. మూడేళ్లుగా కొనసాగుతున్న ఆర్వోబీ పనులతో పట్టణ ప్రజలు కూడా దుమ్ముదూళితో విసిగెత్తిపోతున్నారు. పీలేరు పట్టణం మదనపల్లె ,చిత్తూరు మార్గాల్లో ఉన్న రైలు గేట్లు వద్ద రైళ్ల రాకపోకల సమయాల్లో గేట్లు వేస్తుంటారు. ఇదే సమయంలో వాహనరాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్ప డుతోంది. రైలు గేట్లు తీసే వరకు గంటల తరబడి భారీ వాహనాలు రోడ్డుపై బారులు తీరుతుండడంతో ట్రాఫిక్ స్తంభించిపోతోంది. ఇదే మార్గాల్లో ప్రతి నిమిషానికి సగటున 11 వాహనాల కాపపోకలు సాగిస్తుంటాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కార మార్గంగా మదనపల్లె, చిత్తూరు మార్గాల్లో రైల్వే వంతెనల నిర్మాణపు పనులను మూడేళ్ల కిందట ప్రారంభించారు.

**వీడిన భూసేకరణ సమస్యలు;**

ఇదిలా ఉంటే ఆర్వోబీ పనుల్లో భాగంగా రెవెన్యూ అధికారులు తొలుత భూసేకరణ చేపట్టి పరిహారం చెల్లించినా సంతృప్తి పడని బాధితులు పెట్టుబడులు కూడా రాలేదంటూ కోర్టులను ఆశ్రయించారు. ప్రస్తుతం కోర్టు కేసులు కూడా ఏమీ లేవు అయినా సకాలంలో ఆర్వోబీ పనులు పూర్తి చేయడంలో సంబంధిత గుత్తేదారు సంస్థ నిర్లక్ష్యం వహిస్తోంది. దీంతో ప్రజలు పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి విన్నవించుకుంటున్నారు. తహసిల్దార్ కార్యాలయాలకు వెళ్లి ధర్నాలు చేపడుతున్నారు.

**దుమ్ము దూళితో వాహనదారుల ఇక్కట్లు;**

పీలేరు పట్టణం మదనపల్లె మార్గం అజంతా మిట్ట నుంచి పద్మావతినగర్ వరకు, చిత్తూరు మార్గంలోని మోడల్ కాలనీ నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ఈ పనులు జరుగుతున్నాయి. పిల్లర్ల దశలో పనులు దాటడం లేదు. పాత పోస్టాఫీసు మార్గంలో పిల్లర్లు దాటి దిమ్మెలు అమర్చుతున్నారు. ఈ క్రమంలో వాహనరాకపోకల సమంలో వచ్చే దుమ్ముదూళితో రోడ్డు పక్కన ఉన్న వ్యాపారులు, ప్రజలు విసుగెత్తిపోతున్నారు. విద్యార్థులు, వృద్ధులు అయితే తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. పాదచారులు నానా అవస్థలు పడుతున్నారు. తగినంత సిబ్బంది లేకపోవడంతో పనులు త్వరగా జరగడం లేదు. ఇకనైనా గుత్తేదారు తగినంత సిబ్బందిని ఏర్పాటు చేసి త్వరితగతిని పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**పనులకు నిధులు ఇలా**

మదనపల్లె మార్గంలో రూ.66.65 కోట్లు.చిత్తూరు మార్గంలోరూ.68.25 కోట్ల

**సకాలంలో పూర్తి చేయడానికి ఒత్తిడి**

ఆర్వోబీ పనులు సజావుగా సాగేందుకు అడ్డంగా ఉన్న నిర్మాణాలను తొలగించాం. ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులను గడువు లోపల పూర్తి చేయడానికి సంబందిత గుత్తేదారు సంస్థపై ఒత్తిడి తెస్తున్నాయని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

# వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

బద్వేలు అర్బన్ ఆగష్టు 17 : ప్రభాతవార్త :

బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్డులో వెలసిన శ్రీకృష్ణ మందిరం నందు శ్రీ కృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు, పలువురు భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని కాయా కర్పూరం సమర్పించుకుని తమ భక్తిని చాటుకున్నారు, శ్రీ కృష్ణాష్టమి వేడుకలలో తెల్లవారుజామున నుంచి స్వామివారికి పంచామృత అభిషేకం కుంకుమార్చనతో పాటు పలు రకాల పూజలు వైభవంగా నిర్వహించారు,దుళ్ల నరసయ్య, శ్రీనివాసులు, ఒంటెరు కొండలరాయుడు ప్రత్యేక ఉబయదారులతో విశేష పూజలు నిర్వహించారు. అలాగే సాయంత్రం శ్రీకృష్ణ వేషాధారణలో పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు వారిలో విజేతలకు బహుమతులను అందజేశారు. శ్రీకృష్ణుని దర్శించుకునేందుకు పట్టణ పరిసర ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు, ఆదివారం సాయంత్రం తోడేటి సుబ్బయ్య యాదవ్ సతీమణి తిరుపతమ్మ కుటుంబ సభ్యులతో పాటు పలువురు స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ కమిటీ అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు.



### బతుకు దెరువు కోసం వెళ్లి

# కుమార కాల్వ వాసి గల్ఫ్‌లో మృతి

రోదిస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు

వేంపల్లి:ఆగష్టు 17(ప్రభాత వార్త)



కుటుంబాన్ని పోషించుకొనేందుకు దేశం కాని దేశానికి బ్రతుకు దెరువు కోసం వెళ్లి చక్రాయపేట మండలంలోని కుమార కాల్వ గ్రామానికి చెందిన షేక్. నూర్ బాష (38) మృత్యువాత పడ్డాడు. వివరాల్లోకి వెళ్తే చక్రాయపేట మండలంలోని కుమార కాల్వ గ్రామానికి చెందిన షేక్ నూర్ బాష బ్రతుకు దెరువు కోసం గత 15 సంవత్సరాలుగా గల్ఫ్ దేశమైన సౌదీ అరేబియాకు వెళ్లుతూ వస్తున్నాడు. సౌదీ అరేబియాలోని దమామ్ లోని ఒక కంపెనీలో కార్మికుడిగా నూర్ బాష పని చేస్తున్నాడు. శెలవుపై ఇండియాకు వచ్చికు దాదాపు 5 నెలల కిందటి మళ్లీ గల్ఫ్ దేశమైన దమామ్ కు వెళ్లడం జరిగింది. ఆదివారం 9 గంటలకు (ఇండియా కాలమానం ప్రకారం 12.30) నూర్ బాష డ్యూటీ కోసం సిద్ధం అయ్యేందుకు తన గదిలో ఉన్న బాత్రూంలోకి కలా కృత్యలు తీర్చుకొనేందుకు వెళ్లగా ప్రమాదవశాత్తు బాత్రూంలో కింద పడి పోయి మృతి చెందినట్లు అక్కడ ఉన్న తన తోటి స్నేహితులు తెలిపినట్లు బంధువులు తెలిపారు. గల్ఫ్ లో నూర్ బాష మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గల్ఫ్ దేశానికి వెళ్లి తిరిగి రాని లోకానికి కుమార కాల్వ వాసి వెళ్లి పోవడంతో అ గ్రామంలో కూడ విషాద ఛాయలు అలుముకున్నాయి. ఉపాధి కోసం గల్ఫ్ కు వెళ్లిన వ్యక్తి మృతి చెందడం బాధకరమని గ్రామస్తులు అంటున్నారు. కుటుంబ యాజమాని మృతి చెందడంతో కుటుంబం రోడ్డున పడిందని బంధువులు వాపోయారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేక పోవడం వలన ఇటివల గల్ఫ్ దేశమైన సౌదీయాకు వెళ్ళినట్లు బంధువులు తెలిపారు. మృతునికి భార్య గౌసియాతో పాటు అర్షియా, రియాజ్ , రిజ్వాన్ అనే పిల్లలతో పాటు తల్లి ఉన్నారు. గల్ఫ్ లో మృతి చెందిన నూర్ బాష కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే మృతదేహన్ని స్వదేశానికి తొందరంగా తెప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని బంధువులు, గ్రామస్తులు కోరుతున్నారు. గల్ఫ్ లో నూర్ బాషా మృతి చెందిన విషయం తెలుసుకున్న కుమార్వ కాల్వ టిడిపి నాయకుడు మిఠాయిగిరి కరీముల్లా వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే మృతదేహానికి తొందరగా తెప్పించేందుకు పులివెందుల టిడిపి ఇన్ చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.



### పట్టించుకోని అధికారులు

# చేయి చేయి కలిపిన రైతులు..

సుండుపల్లె ఆగస్టు 17 ప్రభాత వార్త

మండల పరిధిలోని సుండుపల్లె 2 గ్రామపంచాయతీలోని రాతి చెరువు ఇటీవల కురిసిన వర్షాలకు మొరవ దగ్గర తెగిపోయే స్థితిలో ఉంది.ఈ చెరువు మొరవ తెగిపోతే 3 గ్రామాల వ్యవసాయ పొలాలకు మరియు గ్రామాలలోకి చెరువునీరు చేరుతుందని గ్రామస్తులు అధికారులకు పలుమార్లు తెలియజేశారు. అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామస్తులే చందాలు రాబట్టుకొని చెరువు కట్టకు మరమ్మత్తు పనులు నిర్వహించి బాగు చేసుకున్నారు. గత ప్రభుత్వంలో వాలంటీర్ల ద్వారా లేదా స్పందన ద్వారా ఫిర్యాదు చేస్తే సత్వరమే అధికారులు సమస్యలు పరిష్కరించే వారనీ వారు వాపోయారు.



## బదిలీపై వెళుతున్న పోలీస్ అధికారులకు సత్కారం



మైదుకూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త:
మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్‌లో పలువురు బదిలీపై వెళుతున్న పోలీసు అధికారులకు సిఐ రమణారెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాట్లాడుతూ బదిలీపై వెళ్లడం సర్వసాధారణం కాని అయితే వారు చేసిన సేవలు ఉద్యోగంలో భాగంగా సమర్థవంతంగా, ఎక్కడ రిమార్కు లేకుండా, పనిచేయడంలో సమర్థవంతంగా ఓపికతో సమస్యను సామరస్యంగా పరిష్కరించడంలో ఎంతో ఓపికతో పనిచేశారని కొనియాడారు. ఉద్యోగంలో భాగంగా ఏదైనా పని చేసేటప్పుడు మాట్లాడడం జరుగుతుంటాయని అవి ఉద్యోగంలో భాగంగా మీరు తీసుకోవాలని గుర్తు చేశారు. మైదుకూరు అర్బన్ స్టేషన్ నుండి బదిలీపై వెళ్లినవారు. ఏ.ఎస్.ఐ నుండి ఎస్ఐగా ప్రమోషన్ పొందిన ఎన్. మురళి కడప,రమేష్, సందీప్ రాజ్, రెడ్డయ్య, రహీమ్, పోలీసులు బదిలీపై వెళ్లిన వారిలో ఉన్నారు. ఎస్సై చిరంజీవి లు మాట్లాడుతూ బదిలీపై వెళ్లడం సర్వ సాధారణమైన వారితో కలిసి పనిచేయడం ఎప్పటికీ గుర్తుండి పోతుందని కొనియాడారు. ఈ జర్నీలో మళ్లీ అందరము కలిసి పనిచేసే చోటు వస్తుందని అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుబ్బారావు, పోలీస్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## మైదుకూరు వాసుకి పీహెచ్‌డీ పట్టా,



మైదుకూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త:
మైదుకూరు పట్టణంలోని 14వ వార్డుకు చెందిన తిమ్మారెడ్డి నరసింహారెడ్డి, విట్ (వేలూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) విశ్వవిద్యాలయం నుండి పీహెచ్‌డీ పట్టా డిగ్రీ అందుకున్నారు."ఇన్వెస్టిగేషన్ ఆన్ ఫ్రాక్షనల్ ఫ్రీక్వెన్సీ ట్రాన్స్మిషన్ సిస్టమ్ ఫర్ ఆఫ్షోర్ విండ్ ఫార్మ్స్" అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా సాధించారు. ఆదివారం నరసింహారెడ్డి మాట్లాడుతూ, విట్ విశ్వవిద్యాలయంలో జరిగిన 40వ కాన్వొకేషన్ డే కార్యక్రమంలో సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ ఆర్. మహదేవన్ చేతుల మీదుగా పీహెచ్‌డీ డిగ్రీ స్వీకరించడం తనకు గర్వకారణమని తెలిపారు.

## ఆగస్టు 30 వరకు పొడిగింపు

మైదుకూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త:
ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద రైతులు భూమిలో సాగు చేసిన పంటలను బీమా చేసుకునేందుకు గడువును ఆగస్టు 31 వరకు పొడిగ్నిచ్చినారు, మండలంలో వరి, జొన్న,ఉల్లి పసుపు వంటి పంటలు సాగు చేసిన రైతులు తమ పంటకు బీమా చేసుకోవడానికి ఆగస్టు 15 వరకు గడువు ఉండేదని దానిని కేంద్ర ప్రభుత్వం ఈనెల చివరి వరకు పొడిగించిందని తెలిపారు. అంతేకాకుండా ఎవరైనా రైతులు ఇంకా పంటల బీమా చేసుకోకపోతే ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఈ. బాల గంగాధర్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. పంట బీమా చేసుకోవడం కోసం సచివాలయాల పరిధిలోని రైతు సేవ కేంద్రాలంలో వ్యవసాయ సహాయకుని వద్దకు వెళ్లి పంట ధ్రువీకరణ పత్రాన్ని పొంది మీసేవ కేంద్రాలలో నిర్ణీత ప్రీమియం చెల్లించి పంటల బీమా చేయించుకోవాలని కోరారు.

## ఎంపీకి బెయిల్ రావాలని ప్రార్థనలు

### వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి వి హరి



ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

పీలేరు ఆగస్టు 17 ప్రభాతవార్త :
నియోజకవర్గంలోని కలికిరి క్రాస్ రోడ్డు చర్చి నందు అక్రమ మద్యం కేసులో అరెస్టై జైల్లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డి కి త్వరగా బెయిల్ రావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి హరి ప్రార్థనలు చేయించారు. మా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం పై టిడిపి ప్రభుత్వం కక్షగట్టి మిథున్ రెడ్డిని జైల్లో పెట్టిచ్చినారు ఇది కూటమి ప్రభుత్వం కుట్ర అని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము మా నాయకుడు మిథున్ రెడ్డి కడిగిన ముత్యముల బయటకు రావాలని మేమందరము కలిసి చర్చ నందు పాస్టర్ సెల్వరాజ్, రామచంద్ర ప్రార్థనలు చేయగా అక్కడున్న ప్రభువు భక్తులందరూ మిథున్ రెడ్డికి తొందరగా బెయిల్ రావాలని మనసు పూర్తిగా యేసు ప్రభువును ప్రార్థించినారు ఈ పార్థ మందిరంలో పాల్గొన్నవారు సి సహదేవ, రామకృష్ణ, ఎం సహదేవ గంగాధర, చంద్ర, కృష్ణ మనీ, సందీప్ గిరి సుధాకర, సందీప్ ,శ్రీను ,హరి కృష్ణ అందరూ కలిసి ప్రార్థన చేయించినారు.

## విదేశీ ఎంబిబిఎస్ విద్యపై అవగాహన కార్యక్రమం




ఎడ్యుకేషన్ ఆగస్టు 17 ప్రభాతవార్త :
నిహార్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో, వోక్స్ ఓవర్సీస్ సౌజన్యంతో ప్రాంగణంలో విదేశీ విద్యపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు నిహార్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ రీజినల్ కోఆర్డినేటర్ నాగమణి ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు మరియు విద్యార్థులకు విదేశీ ఎంబిబిఎస్ చదువు అవకాశాలు, వీసా ప్రాసెస్, స్కాలర్‌షిప్‌లు, యూనివర్సిటీ నిధులు వంటి అంశాలపై నిపుణులు సమగ్ర సమాచారం అందించారు. విద్యార్థులకు తక్షణ స్పాట్ అడ్మిషన్లు కల్పించగా, కొంతమంది విద్యార్థులు వెంటనే తమ ప్రవేశాలను పూర్తి చేసుకున్నారు. ఇందులో భాగంగా షేక్ షిరీన్, షేక్ అంజన్ కౌసర్, శ్రీ మాధవ్ ఉజ్బెకిస్తాన్‌లోని ఫర్గానా యూనివర్సిటీలో మెరియం మేడం సమక్షంలో అడ్మిషన్లు పొందారు.డాక్టర్ రాకేష్ సింగ్ (యూనివర్సిటీ ప్రతినిధి) మరియు షరీఫ్ గారు (వోక్స్ ఓవర్సీస్ ప్రతినిధి) ప్రత్యేక అతిథులుగా పాల్గొని విదేశీ విద్య, ముఖ్యంగా ఎంబిబిఎస్ చదువుపై తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య విద్య పొందే మార్గాలను వివరించడంతో పాటు, స్కాలర్‌షిప్ సదుపాయాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# రెడ్డిసామాజిక వర్గానికి నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత లేదా...?

పీలేరు ఆగస్టు 17 ప్రభాతవార్త;
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం పరిపాలనకు వచ్చిన రెడ్డి సామాజిక వర్గానికి అధిక ప్రాధాన్యత ఇస్తారు, కానీ ఉమ్మడికూటమి ప్రభుత్వ పాలనలో అన్ని సామాజిక వర్గానికి నామినేటెడ్ పదవులు ఇతర ప్రోటోకాల్ పదవులు ఇచ్చి ఒక్క రెడ్డి సామాజిక వర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందా అన్నట్లు ఉంది రాష్ట్ర రెడ్డి సామాజిక వర్గ పరిస్థితి. ఆదివారం కలికిరి రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పులి సత్యనారాయణ రెడ్డి ,ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పులి సత్యనారాయణ రెడ్డి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 31 నామినేటెడ్ పదవులలో రెడ్డి సామాజిక వర్గాన్ని మొండి చేయి చూపిందని రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నా రెడ్డి సామాజిక వర్గం చేసే కృషి ఎనలేనిది వెలకట్టలేనిది వారి కష్టం మర్చిపోలేనిది అధికారం రావడానికి వారి శ్రమ వర్ణనాతీతం అలాంటి వారిని ప్రక్కన పెట్టి అన్ని సామాజిక వర్గాలకు నామినేటెడ్ పదవులు ప్రకటించి ఒక్క రెడ్డి సామాజిక వర్గం చేసిన పాపం ఏంటి గెలుపులో భాగమైన వారిని దూరం పెట్టడం ఎంతవరకు సమంజసం అని రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు ఇలాగే రెడ్డి సామాజిక వర్గాన్ని ఏ పదవుల లేకుండా వారి కృషిని గుర్తింపు లేకుంటే రాబోయే రోజులలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రెడ్డి సామాజిక వర్గం ఒక త్రాటిపై నడిచి వారి సత్తా చాటెందుకు సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న రెడ్డి సామాజికవర్గం వారిని గుండెల్లో పెట్టుకుంటుందని వారికి విస్తృత ప్రచారం చేయడానికి ముందు ఉంటారని అలాంటి వారిని విస్మరించడం న్యాయమా ధర్మమా ఓ ప్రభుత్వ పాలకుల్లారా ఇదే మా విన్నపం విజ్ఞప్తి ఇప్పటికైనా మా రెడ్డి సామాజిక వర్గానికి ప్రాధాన్యతనిచ్చి తక్షణమే నామినేటెడ్ పదవులలో ప్రకటించి నియమించాలని త్రికరణ శుద్ధిగా కోరుకుంటున్నాం ఆలకించండి మా మొర... ఈ కార్యక్రమంలో అమర్నాథ్ రెడ్డి తాతిరెడ్డి, ఆదినారాయణ రెడ్డి ,మన్యం రాజారెడ్డి, ప్రతాపరెడ్డి ,ప్రభాకర్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి ,జయరామిరెడ్డి కృష్ణారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, దొరబాబు రెడ్డి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పులి సత్యనారాయణ రెడ్డి

## వైసీపీకి భారీ దెబ్బ



పెండ్లిమర్రి, ఆగస్టు 17, ప్రభాతవార్త:
మండలంలోని నందిమండలం మేజర్ పంచాయతీలో 15 మంది కార్యకర్తలతో శ్రీధర్‌రెడ్డి శ్రీనివవాసులురెడ్డి ఆధ్వర్యంలో వైసీపీని వీడి టీడీపీలో ఎమ్మెల్యే చైతన్యరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం తెదేపాలో చేరారు. దీంతో మండలంలో వైసీపీకి భారీ దెబ్బ తగిలినట్లయింది. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే చైతన్యరెడ్డిపై నమ్మకం, భరోసాతో పార్టీలో చేరినట్లు వైసీపీ కార్యకర్తలు తెలిపారు. అలాగే ఎన్డీఏ కూటమి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్శితులై పార్టీలో చేరినందుకు వారికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అన్ని విధాలా తమకు అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

## సూపర్‌సిక్స్ పథకాలన్నీ సూపర్‌హిట్

### టిడిపి నాయకులు మార్పూరి సుధాకర్

మదనపల్లె, ఆగస్టు 17 ప్రభాతవార్త :



కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్‌సిక్స్ పథకాలన్నీ సూపర్ హిట్ అయ్యాయని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు మార్పూరి సుధాకర్‌నాయుడు తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒకొక్కటి నెరవేర్చుతున్నారన్నారు. ముఖ్యంగా సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయడంతో ప్రజలందరూ సంతోషంగా ఉంటున్నారన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ రూ.1000లు పెంచి వృద్ధులకు రూ.4వేలు పెన్షన్ ఇవ్వడం జరుగుతోందన్నారు. అనంతరం నిరుపేదలకు ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు ఇవ్వడం జరిగిందన్నారు. అదే విధంగా తల్లికి వందనం పథకంతో రూ.13వేలు నిరుపేదవిద్యార్థుల తల్లుల ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిందన్నారు. అన్నదాతసుఖీభవ పథకంతో రైతుల ఖాతాల్లో రూ.7వేలు ఇవ్వడం జరగిందన్నారు. ఇటీవల శ్రీశక్తి పథకం పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఎన్నికల హామీల్లో చెప్పిన పథకాలన్నీ ముఖ్యమంత్రి నెరవేర్చుతున్నారన్నారు. నిరుపేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం శాయశక్తులా పనిచేస్తోందన్నారు. గ్రామాల్లో అభివృద్ధికూడా వేగవంతంగా జరుగుతోందన్నారు. పల్లెపండగ పేరుతో సిసిరోడ్లు, మురుగునీటి కాలువలు చేపట్టారన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఆధ్వర్యంలో పలు పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు.

## స్ఫూర్తి కార్యక్రమంపై బిజెపి పోస్టర్లు ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

మదనపల్లె, ఆగస్టు 17 ప్రభాతవార్త :
సంచార జాతుల కోసం భారతీయ జనతాపార్టీ ఆగస్టు 30న చేపట్టే స్ఫూర్తి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆదివారం బిజెపి నాయకులు పోస్టర్లను ఆవిష్కరించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ ఆధ్వర్యంలో పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్.మాధవ్ తీర్పుతో సంచార జాతుల విముక్త జాతుల దినోత్సవంను పురస్కరించుకొని సంచార జాతిలో సదాచార వారసులు సంస్కృత వారదలం అనే నినాదంతో భారతీయ జనతాపార్టీ స్ఫూర్తి కార్యక్రమాన్ని విజయవాడలో నిర్వహిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ నాయకులు, కేంద్ర మంత్రులు పాల్గొంటారన్నారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో ఓబిసి జిల్లా అధ్యక్షులు శివప్రసాద్, గోపాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరేంద్రకుమార్‌రెడ్డి, సీనియర్ నాయకులు బండి ఆనంద్, ఉపాధ్యక్షులు ఆకుల క్రిష్ణమూర్తి, పూల నాగరాజు, కిరణ్‌కుమార్, పిల్లస్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వివాదాలకు దూరంగా ఉండండి

మదనపల్లె, ఆగస్టు 17 ప్రభాతవార్త :



పరామర్శిస్తున్న దృశ్యం

వివాదాలకు దూరంగా ఉంటూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలుగుయువత రాష్ట్ర అద్యక్షులు శ్రీరామ్‌చిన బాబు తెలిపారు. తంబళ్లపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీకిచెందిన ఓ వర్గం వారు దాడిచేయడంతో ఇద్దరు గాయపడిన విషయం తెలిసిందే. ఈ దాడిలో గాయపడిన వారిని ఆదివారం తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించారు. రాజంపేట పార్లమెంటరీ ఎస్‌టిసెల్ అధ్యక్షులు అవివేక్‌నాయక్, తాండా సర్పంచ్ నటరాజ్ నాయక్, ఐటిడిపి అధ్యక్షులు సాగర్‌కుమార్‌లను ఆయన పరామర్శించారు. విబేదాలు మాని పార్టీ ఆదేశాల ప్రకారం టిడిపి కార్యకర్తలు, నాయకులు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో ప్రజలకు వివరించాలన్నారు. ముఖ్యంగా సూపర్‌సిక్స్ పథకాలు గురించి ప్రజల వద్దకు తీసుకెళ్ళి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు.

## కాపుల అభ్యున్నతికి కృషి

కురబలకోట, ఆగస్టు 17 ప్రభాతవార్త :



కాపుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గ యువ కాపునాడు అధ్యక్షులు జి.రమణ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కాపులతో నియోజకవర్గంలోని ప్రతి మండలంలో సమావేశాలు నిర్వహిస్తానని తెలిపారు. వారి సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు రాష్ట్ర అధిష్టానానికి నివేధిస్తానని తెలిపారు. కాపులందరూ ఏకతాటిపై తీసుకువచ్చేందుకు కృషి చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటేలా ముందుకువెలుతామన్నారు.

## ఉత్తమ సేవా అవార్డు అందుకొన్న ఎస్ఐ

నిమ్మనపల్లె, ఆగస్టు 17 ప్రభాతవార్త :



అవార్డు అందుకొంటున్న దృశ్యం

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్నమయ్య జిల్లా నిమ్మనపల్లె ఎస్ఐ తిప్పేస్వామి ఉత్తమ సేవా అవార్డు అందుకొన్నారు. నిమ్మనపల్లె ఎస్ఐగా ఆయన బాధ్యతలుచేపట్టినప్పటి నుంచి ప్రతిభను కనపరచి మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ పలు కేసులను చేదించడంతో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రమైన రాయచోటిలో ఎస్‌పి విద్యాసాగర్, జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్, మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డిల చేతుల మీదుగా అవార్డు అందుకొన్నారు. ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులు, మండల వాసులు, పోలీస్ సిబ్బంది హర్షం తెలిపారు.

## ఆన్లైన్ మోసాల పై అవగాహన కలిగి ఉండాలి



నిమ్మనపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త
మండలం లోని బండ్లపాయి గ్రామాన్ని ఎస్సై సందర్శించి, గ్రామస్తులతో సంభాషించి, ఆన్‌లైన్ మోసాలు, నకిలీ పెట్టుబడి/డబ్బు రెట్టింపు చేసే యాప్‌లు, ఇన్‌స్టంట్ లోన్ యాప్‌లు, OTP షేరింగ్ మోసాలు మరియు సోషల్ మీడియా దుర్వినియోగం వంటి సైబర్ నేరాలపై వారికి అవగాహన కల్పించారు. గ్రామస్తులు వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు, ఆధార్/OTPని తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని, బలమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించాలని మరియు సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ (1930) లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు."

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



రామసముద్రం ఆగస్టు 17 ప్రభాతవార్త
మండలంలోని అరికెల జెడ్పీ హైస్కూల్ లో 2005, 2006 బ్యాచ్ కు చెందిన పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినొకరు క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. పాఠశాలలో జరిగిన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సంతోషంగా గడిపారు.అప్పటి గురువులను సన్మానించి వారినుండి ఆశీర్వాదాలు పొందారు.చదివిన పాఠశాలకు తమవంతు సాయంగా విద్యార్థుల దాహార్తిని తీర్చడానికి నీటి శుద్ధి యంత్రాన్ని పాఠశాలకు వితరణగా ఇచ్చారు. అలాగే విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించడానికి లక్ష రూపాయల క్రీడా వస్తువులను పాఠశాలకు బహుకరించారు.మున్ముందు పాఠశాలకు కావాల్సిన సదుపాయాలు కల్పించడానికి తమవంతు సాయం అందిస్తామని పూర్వ విద్యార్థులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ భువనేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ కృష్ణప్ప,హెచ్ ఎమ్ చలపతి ,శ్రీనివాసులు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సహకార సంఘాలను సద్వినియోగం చేసుకోండి




ప్రొద్దుటూరు ఆగస్టు 15 ప్రభాతవార్త
గ్రామీణ ప్రాంతాల్లో రైతుల కోసం ఏర్పాటుచేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక డిసిసి బ్యాంక్ ఆవరణలో చెన్నమరాజుపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం అధ్యక్షులుగా పల్లేటి చంద్రశేఖర్ రెడ్డి డైరెక్టర్లుగా రాజు వారి వెంకటసుబ్బయ్య రాజేశ్వరీల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా చిన్నమ్మరాజు పల్లె వ్యవసాయ పరపతి సహకార సంఘం అధ్యక్షులుగా పల్లేటి చంద్రశేఖర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయగా డైరెక్టర్లుగా రాజువారి వెంకటసుబ్బయ్య, రాజేశ్వరిలు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎమ్మెల్యే వరద మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో వ్యవసాయ పరపతి సంఘాలకు ఎన్నికలు జరపలేదని, నామినేటెడ్ పద్ధతిలో నిర్వహించారన్నారు. అనంతరం కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే సొసైటీల అధ్యక్షులు దేవాలయ కమిటీ అధ్యక్షులు తదితర వాటికి నియామకం జరిగిందన్నారు అందులో భాగంగానే చెన్నమరాజు పల్లె ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడిగా చంద్రశేఖర్ రెడ్డి డైరెక్టర్లుగా వెంకటసుబ్బయ్య రాజేశ్వర్ నియమించడం జరిగిందన్నారు. అలాగే చెన్నమరాజు పల్లె సొసైటీ కార్యాలయానికి సొంత భవనము లేదని టిడిపి నాయకులు ఇవి సుధాకర్ రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా డిసిసి బ్యాంక్ ఆవరణలోనే సొంత భవనం నిర్మించుకునేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి టిడిపి పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి ఎస్ ముక్తియార్ వాల్మీకి బోయ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నల్ల బోతుల నాగరాజు బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి తోట మహేశ్వర్ రెడ్డి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బద్వేల్ శ్రీనివాసన్ రెడ్డి రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహ్మద్ వద్ది బాలుడు తలారి పుల్లయ్య తలారి రమేష్ కాచన శ్రీనివాస్ రెడ్డి మరియు పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలి

పీలేరు ఆగస్టు 17 ప్రభాతవార్త :
యువత స్నేహపూర్వకంగా ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి ఆదర్శంగా ఉండాలని, అలాగే గొడవలు, అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని పీలేరు అర్బన్ సీఐ యుగంధర్ తెలిపారు. ఆదివారం పీలేరు సిఐ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టి బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కొందరు యువకులు తమ ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను తొలగించి, అధికంగా శబ్దాలు చేస్తూ ప్రధాన రహదారుల వెంట తిరుగుతూ ఇతరులను ఇబ్బంది పెడుతున్నారని తమకు ఫిర్యాదులు అందాయన్నారు. అలా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పలువురు యువకులపై న్యూసెన్స్ కేసులు నమోదు

పీలేరు ఆగస్టు 17 ప్రభాతవార్త :
పీలేరు పట్టణంలో పలువురు యువకులపై న్యూసెన్సు కేసులు నమోదు చేసినట్లు సీఐ యుగంధర్ తెలిపారు. పట్టణంలోని కడప రోడ్డులో వినాయక చవితి సందర్భంగా ఉత్సవ విగ్రహం ఏర్పాటు కేంద్రం వద్ద లోగో ఆవిష్కరించి, గ్యాస్ యంత్రం సాయంతో ప్లాస్టిక్ పూలు రోడ్డుపై వెదజల్లుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని సీఐ అన్నారు. ఈ కేసులో రమేష్ నాయక్, సన్నీ, నితీష్, వారి అనుచరులపై కేసు నమోదు చేశామని చెప్పారు. అదేవిధంగా స్థానిక చెన్నారెడ్డికాలనీలో మరి కొంత మంది యువకులు ఒక వివాహిత మహిళపై దౌర్జన్యానికి పాల్పడిన సంఘటనలో అన్వేష్ రెడ్డి, శ్రావణ్, షబ్బీర్, శ్యాం, మహేంద్ర వారి అనుచరులపై కేసులు నమోదు చేశామని సీఐ తెలియజేశారు. యువకులు ఎవరు ఈ తరహా చర్యలకు పాల్పడవద్దని, అలాంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## బలిజ కులంలో చేరిస్తే సహించం




మదనపల్లెక్రైమ్, ఆగష్టు 17 ప్రభాతవార్త.
యానాది కులాన్ని గిరి బలిజలుగా మార్పు చేస్తూ ప్రభుత్వం వెలువరచిన ఉత్తర్వులు వెనక్కు తీసుకోవాలని రాయల్ పీపుల్స్ ఫ్రంట్, రాష్ట్ర కాపునాడు సంయుక్తంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మదనపల్లె ప్రెస్ క్లబ్ నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్పిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు రెడ్డి శేఖర్, రాష్ట్ర కాపునాడు ఉపాధ్యక్షులు ఆంజనేయ కుమార్ లు మాట్లాడుతూ ఘనమైన చరిత్ర కలిగిన బలిజలపై పాలకులు చిన్న చూపు చూడటం తగదన్నారు. ఒక కులాన్ని, మరొక కులంలో చేర్చే ముందు కుల పెద్దలను, కుల సంఘం నాయకులను మాట మాత్రం సంప్రదించకుండా నిర్ణయం తీసుకోవడం సహేతుకం కాదన్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించిన బలిజలపై చిన్న చూపు చూస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ఇప్పటికైనా బలిజల్లో మరొక కులాన్ని కలిపే ఆలోచన మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ విగ్రహదాత కాల్వపల్లి కృష్ణమూర్తి, ఆర్పిఎఫ్ మహిళా నాయకురాలు శ్యామల, పుంగనూరు బలిజ నాయకులు రాఘవ, నియోజకవర్గ కన్వీనర్ అడ్వకేట్ కిషోర్, జనార్ధన్ రాయల్, బి సుబ్రహ్మణ్యం, శిల్ప సాగర్ విశ్వనాథ్, మంజునాధ రాయల్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరమునకు విశేష స్పందన.



తొండూరు ఆగస్టు 17 ప్రభాతవార్త :
తొండూరు మండల పరిధిలోని బోడివారి పల్లి లోడాక్టర్ పాల్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ ట్రస్ట్ మరియు యేసు క్రీస్తు ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో యేసు క్రీస్తు ప్రార్థన మందిరం బూచుపల్లి , బోడివారిపల్లి లో ఉచిత వైద్య శిబిరము విజయవంతంగా నిర్వహించబడింది అని ట్రస్ట్ చైర్మన్ మరియు పాస్టర్ అట్ల జయపాల్ అన్నారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు డా. మీనాక్షి,సంజీవ్ కర్ణ, ఉదయ్ కుమార్ ప్రజలకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేశారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరం నిర్వహించబడినది. ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకున్నారు అని ట్రస్ట్ చైర్మన్ అన్నారు.ఈ శిబిరాన్ని బాల పుల్లయ్య, రమణ, రాహుల్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా చాలా మంది ప్రజలు పాల్గొని ప్రయోజనం పొందారు.

## వెస్ట్ బెంగాల్ యువకుడు మృతిపై దర్యాప్తు ముమ్మరం

మదనపల్లెక్రైమ్, ఆగష్టు 17 ప్రభాతవార్త.
అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన వెస్ట్ బెంగాల్ యువకుడు మృతి కేసును ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నట్లు ధర్మవరం రైల్వే సీఐ అశోక్ కుమార్ తెలిపారు. వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ముజమ్మల్ కుమారుడు ఖాదీర్ (30) శనివారం ఉదయం సిటిఎం క్రాస్ రోడ్డులోని రైల్వే ట్రాక్ బ్రిడ్జి వద్ద అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలిసింది. కదిరి రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించి శవ పంచనామా చేయించారు. ఈ కేస్ దర్యాప్తు చేస్తున్న సి అశోక్ కుమార్ మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం ఖదిర్, అదే ప్రాంతం చెందిన మరో వ్యక్తితో కలిసి ఆటోలో వెళ్లినట్లు ప్రాథమిక దర్యాప్తులో తెలిసిందన్నారు. ఆ కోణంలో కేసును దర్యాప్తు చేస్తున్నామన్నారు. పోస్టుమార్టం రిపోర్ట్ ఆధారంగా కేసులు మార్పు చేస్తామన్నారు. మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## రాచమల్లును విమర్శించే స్థాయి ప్రవీణ్ రెడ్డికి లేదు

ప్రొద్దుటూరు, ఆగష్టు 17, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గంలో రెండుసార్లు అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా విజయం సాధించి ప్రజా మన్ననలను పొందిన మాజీ ఎమ్మెల్యే వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని విమర్శించే స్థాయి టిడిపి మాజీ ఇంచార్జ్ ప్రవీణ్‌రెడ్డికి లేదని వైసీపీ పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి విమర్శించారు. ఆదివారం వైసీపీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పదే పదే మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ను చెల్లని రూపాయి అంటున్న ప్రవీణ్ వైసీపీ పార్టీ ఆవిర్భావం నుండి ప్రతి ఎన్నికలలో ప్రొద్దుటూరు నుండి ప్రాతినిధ్యం వహించి 2 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, ప్రస్తుతం వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పనిచేస్తున్నారనే విషయం గుర్తించాలని వివరించారు. టిడిపి ఇన్చార్జిగా ప్రవీణ్ రెడ్డి ఉన్న సమయంలో మున్సిపల్ ఎన్నికలు రాగా అందులో కౌన్సిలర్గా ఎంతమందిని గెలిపించుకున్నారో ప్రజలకు తెలుసు అన్నారు. ప్రవీణ్ రెడ్డి నకిలీ నోటు అని తేల్చి టిడిపి అధిష్టానం నంద్యాల వరదరాజులు రెడ్డికి టిడిపి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిందని విమర్శించారు అలాంటి నీవు రాచమలను విమర్శించే స్థాయి ఎక్కడుందని ప్రశ్నించారు. ప్రతిసారీ ప్రవీణ్ తన పై వైసీపీ పాలనలో అక్రమ కేసులు బనాయించారని అంటున్నారని, కాగా డ్వాక్రా మహిళలను మోసం చేసిన, మహిళ తరపున వాకాల్తా పుచ్చుకున్న ప్రవీణ్ ను డ్వాక్రా మహిళలు డబ్బు చెల్లించాలని కోరితే దాడి చేసిన సంఘటనలో తమ పార్టీకి చెందిన 17 మందిపై, టిడిపి వారిపై ప్రవీణ్ తో సహా 9 మందిపై కేసు నమోదు చేశారని తమలో కొందరు ముందస్తు బెయిల్ తెచ్చుకోగా 5 మంది తమ ప్రభుత్వంలోనే సబ్ జైలుకు వెళ్లారని స్పష్టం చేశారు. మరో కేసు తమ పార్టీ కార్యకర్త బెనర్జీ పై టిడిపి కార్యకర్తలు దాడి చేసిన కేసులో ఇరువురు పాత్రధారులపై, సూత్రధారి ప్రవీణ్‌పై కేసు నమోదు చేశారే తప్పా ఇక్కడ అక్రమ కేసులు కాదని వివరించారు. ఇటీవల ఓ ఎర్రచందనం కేసులో ప్రవీణ్ ముఖ్య అనుచరుడు అరెస్టు అయ్యారని, ఇందులో ప్రవీణ్ పాత్ర ఏమిటో స్పష్టం చేయాలన్నారు. ఇకనైనా ఇటువంటి విమర్శలు మాని, ప్రొద్దుటూరు అభివృద్ధి పై దృష్టి సారించాలని సూచించారు.

# బస్సుల సామర్థ్యం, సౌకర్యం పెంచడమే లక్ష్యం

## ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇంజనీరింగ్ )-చెంగల్ రెడ్డి



కార్మికులచే ప్రమాణం చేయిస్తున్న ఈ డి(ఈ) చెంగల్ రెడ్డి



ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్లను సన్మానించిన దృశ్యం

**పీలేరు, ఆగస్టు 17 ప్రభాతవార్త ;**

స్త్రీశక్తి పథకం విజయవంతం చేసేందుకు బస్సుల సామర్థం , వసతులు కల్పించడమే లక్ష్యంగా అందరూ పనిచేయాలని ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు ( ఇంజనీరింగ్) చెంగల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఈడీ పీలేరు ఆర్టీసీ గ్యారేజీను తనిఖీ చేశారు. బస్టాండులో రూ.45 లక్షలతో నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించి బస్సులు ఎక్కి మహిళా ప్రయాణికులతో మాట్లాడారు. తర్వాత ఈడీ కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ స్త్రీశక్తి పథకానికి రాష్ట్రంలో 8400 బస్సులలో 74 శాతం బస్సులు నడుపుతున్నామని జీరో టిక్కెట్టుతో మహిళలు ప్రయాణిస్తున్నందున ఆవిలువ మొత్తం ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లిస్తుందని చెప్పారు. ప్రయాణికులతో మర్యాదగా మాట్లాడడంతో పాటు ఆర్టీసీలో ఎక్కువ మంది మహిళలు స్త్రీశక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా చూడాల్సిన బాధ్యత కండక్టర్లు డ్రైవర్లదే అన్నారు. సీఎం చంద్రబాబు స్త్రీశక్తి పథకం నిర్వహణపై సమీక్షిస్తున్నందున ఉద్యోగులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతినెల మొదటి వారంలో 1,.2,3 తేదీల్లో బస్సుల డ్రైవర్లు ఉద్యోగులు తనిఖీ చేసి బస్సుల సమస్యలను మెకానిక్లకు తెలిపితే 5,6,7 తేదీల్లో వాటిని మరమ్మతులు చేస్తారన్నారు. ఇప్పుడు కేఎంపీఎల్ ప్రధానం కాదని ప్రయాణికులు ఇబ్బంది పడకుండా బస్సులను కండీషన్లో నడపడమే ధ్యేయంగా అందరూ పనిచేయాలని సూచించారు. బస్సుల మరమ్మతులకు అవసరమైన విడిభాగాలు కూడా అవసరాల మేరకు సరఫరా చేస్తామని అదనపు బస్సులకు ఆన్ కాల్ డ్రైవర్లను తీసుకోవాలన్నారు. బస్సులను కండీషన్లో ఉంచుతామని కార్మికుల చేత ప్రమాణం చేయించారు. ఈడీని ఆర్టీసీ డీఎం నిర్మల, ఎంఎఫ్ హరినాథ్ రెడ్డి సీఐ దనంజయులు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు బాబునాయక్, రెడ్డెప్ప, సంఘాలు. నాయకులు ఆదినారాయణ ఘనంగా సత్కరించారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు నేరుగా పరిహారం

## (సుప్రీం కోర్టు ఆదేశాలు)

**బద్వేలు లీగల్, ఆగష్టు 17 ప్రభాతవార్త :**

మోటారు వాహనాల చట్టం 1988 లేదా కార్మికుల నష్ట పరిహార చట్టం-1923 క్రింద హక్కుదారులకు చెల్లించే పరిహారం నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ అయ్యేలా చూడటానికి సుప్రీం కోర్టు కొన్ని ఆదేశాలను జారీ చేసింది. గుజరాత్‌కు చెందిన రిటైర్డ్ జిల్లా న్యాయమూర్తి బి.బి.పాఠక్ వ్రాసిన లేఖ ఆధారంగా కోర్టు గత సంవత్సరం "మోటారు ప్రమాద క్లెయిమ్స్ ట్రిబ్యునల్స్ అండ్ లేబర్ కోర్టులతో డిపాజిట్ చేయబడిన పరిహార మొత్తాలు" అనే శీర్షికతో సుమోటాగా కేసును స్వీకరించి సుప్రీం కోర్టు ఈ ఆదేశాలను జారీ చేసింది. వివరాలలోకి వెళితే... గుజరాత్‌లోని మోటారు ప్రమాద పరిహార ట్రిబ్యునల్స్ లో రు.282 కోట్లకు పైగా లేబరు కోర్టులలో రు.6.61 కోట్లకు పైగా పరిహారం క్లెయిం చేయకుండా ఉండిపోవడమో, ఉత్తరప్రదేశ్‌లో కూడా రు.239 కోట్లు మోటారు ప్రమాద పరిహార ట్రిబ్యునల్స్ లేబరు కోర్టులలో రు.92 కోట్లు క్లెయిం చేయకుండానూ, పశ్చిమ బెంగాల్‌లోని ఎంఏసీటీలలో క్లెయిం చేయని మొత్తాలు రు.2.5 కోట్లు, గోవాలో రు.3.61 కోట్లు, మహారాష్ట్రలో రు.4.59 కోట్లుగా క్లెయిం చేయకుండా ఉండిపోయిందని, ఈ అంశంపై విచారణ చేపట్టిన జస్టిస్ అభయ్ ఎస్.ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఇలా భారీ పరిహార మొత్తాలు క్లెయిం కాకుండా ఉండిపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ మొత్తాలు 1988 మరియు 1923 చట్టాల క్రింద దాఖలు చేసిన క్లెయింలలో హక్కుదారులకు మంజూరు చేసిన పరిహారానికి సంబంధించినవి అయినప్పటికీ ఈ మొత్తాలకు అర్హులైనప్పటికీ వారు ఆ సొమ్మును పొందలేదని చాలా మంది హక్కుదారులకు ఇలా పరిహారం అందకపోవడం చాలా ఆందోళన కలిగిస్తుందని, దీనికి సత్వర పరిష్కారం కనుగొనడం అత్యవసరమని కోర్టు పేర్కొంటూ ఈ విధంగా ఆదేశాలను జారీ చేసింది. ట్రిబ్యునల్‌ల ముందు దరఖాస్తులను దాఖలు చేయడానికి సంబంధించి మోటారు వాహన చట్టంలోని సెక్షన్-176 క్రింద రాష్ట్రాలు నియమాలను రూపొందించలేదని కోర్టు ఎత్తి చూపిస్తూ సదరు నిబంధనలు రూపొందించే వరకూ హైకోర్టులు ఈ క్రింది షరతులను కలుపుకొని ప్రాక్టీస్ డైరెక్షన్స్ రూపొందించాలని ఆదేశించింది. ఎ) 1988 చట్టం క్రింద క్లెయిం పిటీషన్లు దాఖలు చేసేటపుడు ఈ క్రింది వివరాలను తప్పనిసరిగా చేర్చాలి. 1) గాయపడిన వ్యక్తుల పేర్లు మరియు చిరునామాలు (స్థానిక మరియు శాశ్వత) లేదా దెబ్బతిన్న ఆస్తి యజమానుల పేర్లు మరియు చిరునామాదాలు (స్థానిక మరియు శాశ్వత) సందర్భానుసారంగా వారి ఆధార్ మరియు పాన్ వివరాలు మరియు ఇ-మెయిన్ ఐడి ఏదైనా వుంటే మరియు 2) ప్రమాదంలో మరణించిన బాధితునికి చెందిన పరిహారం కోరుతున్న యావన్మంది చట్ట పరమైన ప్రతినిధుల పేర్లు మరియు వారి స్థానిక మరియు శాశ్వత చిరునామాలు, వారి ఆధార్, పాన్ వివరాలు మరియు ఇ-మెయిన్ ఐడి ఏదైనా వుంటే, బి) పైన పేర్కొన్న వివరాలు అందించకపోతే ఆ కారణంతో దరఖాస్తు నమోదును తిరస్కరించకూడదు. కానీ నోటీసు జారీ చేసే సమయంలో ఎంఏసి ట్రిబ్యునల్స్ దరఖాస్తుదారుల సమాచారాన్ని అందించమని మరియు నోటీసు జారీ అనేది దీని పాటింపునకు లోబడి జరుగుతుందని ఆదేశించవచ్చు. సి) పరిహారం మంజూరుకు సంబంధించిన మధ్యంతర లేదా తుది ఉత్తర్వును జారీ చేస్తున్నప్పుడు ఎంఏసి ట్రిబ్యునల్స్ పరిహారం పొందేందుకు అర్హత వున్న వ్యక్తి లేదా వ్యక్తులను ఐఎఫ్ఎస్ కోడ్‌తో సహా బ్యాంకు ఖాతా వివరాలను బ్యాంకర్ సర్టిఫికెట్ లేదా ఖాతా యొక్క రద్దు చేయబడిన చెక్కు కాపీని సమర్పించమని కోరాలి. ట్రిబ్యునల్ నిర్దిష్ట సముచిత సమయం లోపు పత్రాలను సమర్పించుమని హక్కుదారులను కోరాలి. డి) ఏదైనా మార్పు ఉంటే బ్యాంకు ఖాతాలు ఇ-మెయిల్ ఐడీకి సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు నవీకరించుమని అర్హులైన వ్యక్తులకు తదుపరి ఆదేశం జారీ చేయాలి, ఇ) సమ్మతి అవార్డు లేదా సమ్మతి ఉత్తర్వు జారీ చేయబడిన సందర్భంలో ఎంఏసి ట్రిబ్యునల్స్ హక్కుదారులకు విడుదల చేయాలని ఆదేశించిన పరిహార మొత్తాన్ని పరిహారం పొందేందుకు అర్హులైన వ్యక్తుల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేయాలని ఆదేశించవచ్చు. అయితే సమ్మతి నిబంధనలలో పైన పేర్కొన్న నిబంధన (సి) ప్రకారం పరిహారం పొందేందుకు అర్హులైన వారి ఖాతా వివరాలు వుండాలి మరియు పార్టీల మధ్య రాజీ ఆధారంగా మొత్తాన్ని పంపిణీ చేయడానికి ఆమోదించబడిన క్రమంలో ఖాతా వివరాలను కూడా చేర్చవచ్చు. లోక్ అదాలత్‌ల ముందు రాజీ, ఆ పరిష్కారం ఆధారంగా ఎంఏసి ట్రిబ్యునల్ పై పేర్కొన్న నిబంధనల మేరకు ఒక ఉత్తర్వును కూడా జారీ చేయాలి. ఎఫ్) బ్యాంకర్ జారీ చేసిన సర్టిఫికెటు ద్వారా వివరాలను ధృవీకరించడం, ఖాతా పరిహారం పొందేందుకు అర్హులైన వ్యక్తులదా? కాదా? అని నిర్ధారించడం ఎంఏసి ట్రిబ్యునల్‌కు అధ్యక్షత వహించే విజ్ఞులైన న్యాయమూర్తుల విధి, జి) ఎంఏసి ట్రిబ్యునల్స్ ఉత్తర్వులను జారీ చేస్తున్నప్పుడు సాధారణ స్థితిలో అయితే సమర్పించిన ఖాతా వివరాల ప్రకారం పరిహారం పొందడానికి అర్హత కలిగిన వ్యక్తి లేదా వ్యక్తుల బ్యాంకు ఖాతాకు అవసరమైన మొత్తాలను నేరుగా బదిలీ చేయడానికి కూడా ఒక ఉత్తర్వును జారీ చేయాలి. ఖాతా వివరాలను అందించిన తేదీకి నిధులను ఉపసంహరించుకోవడానికి దరఖాస్తు దాఖలు చేసిన తేదీకి మధ్య చాలా అంతరం వుంటే హక్కుదారుల కొత్త ఖాతా వివరాలను పొందడం అవసరం, హెచ్) ఎంఏసి ట్రిబ్యునల్ పరిహార మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి ఆర్డర్ జారీ చేసినపుడల్లా ఏదైనా జాతీయ బ్యాంకులో పెట్టుబడి పెట్టడానికి ఆదేశం జారీ చేయబడుతుంది. అంతే కాకుండా ట్రిబ్యునల్ తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకూ తగిన వ్యవధుల ప్రకారం ఫిక్స్‌డ్ డిపాజిట్స్ నవీకరణకు బ్యాంకుకు స్టాండింగ్ ఆర్డర్స్‌గా జారీ చేయబడతాయి, ఐ) అదే విధంగా 1923 చట్ట ప్రకారం జారీ చేసిన తీర్పుకు సంబంధించి ప్రాక్టీస్ ఆదేశాలను రూపొందిస్తూ 1988 చట్ట ప్రకారం క్లెయిం అవార్డులను జారీ చేసేటపుడు 1923 చట్ట ప్రకారం పరిహారం కోసం క్లెయిం చేసే విషయంలోనూ పై తెల్పిన ఆదేశాలు వర్తిస్తాయి, జె) రాష్ట్ర ప్రభుత్వ సాయంతో ఇ-కోర్టు ప్రాజెక్టు యొక్క సెంట్రల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ లేదా హైకోర్టుల రిజిస్ట్రారు (కంప్యూటర్/ఐటి) ఒక డ్యాస్ బోర్డును రూపొందిస్తూ 1988 లేదా 1923 చట్టాల క్రింద మంజూరు చేయబడిన పరిహారానికి సంబంధించి ఎప్పటికప్పుడు వివరాలను క్రమం తప్పకుండా అప్‌లోడ్ చేయాలి. ఈ ఉత్తర్వు క్రింద జారీ చేయబడిన ఆదేశాల అమలుకు సంబంధించిన వారందరికీ ఇది సహాయకారిగా ఉంటుంది, కె) పరిహారం పొందేందుకు అర్హులుగా నిర్ధారించబడినప్పటికీ సదరు వ్యక్తులు ఎక్కడ వున్నది నిర్ధారించడానికి పెద్ద ఎత్తున డ్రైవ్‌ను చేపట్టాలని, 1923 చట్ట ప్రకారం ఎంఏసి ట్రిబ్యునళ్ళు మరియు కమీషనర్లకు అన్ని హైకోర్టులు పరిపాలన ఆదేశాలను జారీ చేయాలని, ఈ విషయమై జిల్లా మరియు తాలూకా లీగల్ సర్వీస్ అథారిటీలు మరియు పారా లీగల్ వాలంటీర్ల సహాయాన్ని కూడా తీసుకోవాలని ఆదేశించింది, ఎల్) పరిహారం పొందేందుకు అర్హులుగా నిర్ధారించబడిన హక్కుదారులను కనుగొనడానికి రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా మరియు తాలూకా/ మండలాల్లోని స్థానిక పోలీసు అధికారులు/ రెవిన్యూ అధికారులు లీగల్ సర్వీసెస్ అథారిటీలకు సహాయం అందించాలి, ఎం) పైన పేర్కొన్న క్లాజులు (కె) మరియు (ఎల్) పరంగా జారీ చేయబడిన ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర న్యాయసేవల అధికారులు పర్యవేక్షించాలి మరియు ఆనాటి నుండి 4 నెలల వ్యవధిలోగా అమలు గురించి నివేదించాలి. ప్రభుత్వం నియమాలను రూపొందించే అధికారాన్ని సరైన రీతిలో అమలుచేసే వరకూ ఈ ఆదేశాలకు ఎంఏసి ట్రిబ్యునల్స్ 1923 చట్ట ప్రకారం కమీషనర్లు పాటించాలని కోర్టు సుస్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నియమాలు లేదా ఇప్పటికే జారీ చేసిన ప్రాక్టీస్ ఆదేశాలు పైన పేర్కొన్న ఆదేశాలకు అనుగుణంగా వుంటే ఈ ఆదేశంతో సంబంధం లేకుండా సదరు నియమాలు లేదా ప్రాక్టీస్ ఆదేశాలను పాటించాలి. ఇటీవల సుప్రీం కోర్టు మరొక బెంచ్ కూడా పరిహార మొత్తాలను ఏరుగా హక్కుదారుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయాలని ఎంఏసీటీలకు సూచిస్తూ ఈ ఆదేశాలను జారీ చేస్తూ తీర్పు వెలువరించింది. (మోటారు ప్రమాద క్లెయిమ్స్ ట్రిబ్యునల్స్ అండ్ డిపాజిటెడ్ అమౌంట్స్ విత్ లేబర్ కోర్ట్స్ 2025 ఎస్‌సిసి ఆన్‌లైన్ ఎస్‌సి 876)

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**ప్రొద్దుటూరు ఆగస్టు 17 ప్రభాతవార్త**

పట్టణ పద్మశాలియ సంఘం అధ్యక్షులు అగ్గారాపు శ్రీనివాసులు ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీరామ్ నగర్ శ్రీ భద్రావతి భావన్నారాయణ స్వామి దేవస్థాన కళ్యాణ మండపం నందు ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 300 మంది ప్రజలు పాల్గొని బిపి, షుగర్, థైరాయిడ్, ఈసిజి, 2డి వంటి వైద్య చెకప్ లు చేయించుకున్నారు. అనంతరం అగ్గారపు శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీరామ్ నగర్, హనుమాన్ నగర్, వినాయకనగర్, కాలేజీ రోడ్డు ప్రాంతాలకు చెందిన పేద, మధ్య తరగతి చేనేత కులస్తులను దృష్టిలో వుంచుకొని ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేశామని వివరించారు. బిపి, షుగర్ ను నిర్లక్ష్యం చేయరాదని వివరించారు. పద్మశాలియ రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ జింక విజయలక్ష్మి మాట్లాడుతూ పద్మశాలి ఆ సంఘం పట్టణ అధ్యక్షులు అగ్గారపు శ్రీనివాసులు ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ అవకాశాన్ని చేనేత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలియ కులస్తులు వద్ది నరసింహులు, జింకా విజయ లక్ష్మి, చెన్నా వెంకట కృష్ణయ్య, తనికంటి ముని రామ్ ప్రసాద్, గుణిశెట్టి సునందన రాజశేఖర్, కడప రామిశెట్టి, జలదుర్గం మునుస్వామి, నందం రామయ్య, నందం లక్ష్మణ్ కుమార్, గుణిశెట్టి సురేష్, గుణిశెట్టి రాజశేఖర్, చెన్నా చంద్రబాబు, మేరువ మూర్తి, బోగా ఆనంద్, జానాపాటి సింగరయ్య, సాదు వీరా, చెన్నా రంగస్వామి, వద్ది రంజిత్ బాబు, జింకా రమేష్, గంజి సదానంద, వద్ది ఉమా నరసింహులు, కాలే దేవానంద్, చింపిరి రమణ, పోలంకి వరదయ్య తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ పరిశోధనా రంగంలో

# ప్రభుత్వ కృషి పెరగాలి

**ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 17 ప్రభాత వార్త :**



శాస్త్రీయ పరిశోధనా రంగంలో ప్రభుత్వ కృషి పెరగాలని, సైన్స్ టెక్నాలజీలో ప్రైవేట్ పెట్టుబడులు ఆపాలని జెవివి జిల్లా కార్యదర్శి హేమంత్ కుమార్ అన్నారు. జనవిజ్ఞాన వేదిక పట్టణ మహాసభలు ఆదివారం జెవివి కార్యాలయం నందు జరిగాయి. ఈ మహాసభలు జెవివి ఉపాధ్యక్షుడు రాజశేఖర్ అధ్యక్షతన జరిగాయి. ఈ కార్యక్రమంలో హేమంత్ కుమార్ మాట్లాడుతూ ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం పెరగకుండా ప్రభుత్వాలు పాఠ్యాంశాలను తొలగించడాన్ని తప్పుపట్టారు. ప్రభుత్వం సైన్స్ రంగంపై దాడి జరుగుతోందని, సైన్స్ కు బడ్జెట్టులో అతి తక్కువగా కేటాయింపులు జరిగాయని అన్నారు. ఇతర దేశాల్లో శాస్త్ర రంగానికి బిలియన్లలో కేటాయిస్తోంటే భారత్‌లో అతి తక్కువగా కేటాయింపులు జరిగాయని అన్నారు. సూడో సైన్స్ ను ప్రభుత్వాలే ప్రోత్సహిస్తున్నాయని అన్నారు. ప్రైవేటీకరణ వల్ల ప్రజలకు నష్టం కలుగుతుందన్నారు. జెవివి వ్యవస్థాపక నాయకులు డా. డి నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో జెవివి అవసరం ఎంతో ఉందని, ప్రజల్లో శాస్త్రీయ ప్రచారాన్ని పెంచాలని, సూడో సైన్స్ పై ప్రజల్లో అవగాహన పెంచాలని అన్నారు. జెవివి రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ పర్యావరణ వినాశనం కాకుండా ప్రజల్లో అవగాహన పెరగాలని అన్నారు. నాణ్యమైన విద్య విద్యార్థులకు అవసరమని అన్నారు. నిరుద్యోగం పెరుగుతోందని దీనిని తగ్గించేదిశగా ప్రభుత్వాలు పనిచేయాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బాలబయన్న మాట్లాడుతూ ప్రజల్లో పెరుగుతున్న మూఢనమ్మకాలను తొలగించాలని అన్నారు. ప్రజలందరూ హేతుబద్ధంగా ఆలోచించాలని, అప్పుడే దేశం ముందుకు పోతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సుబ్బయ్య, జెవివి నాయకులు సునీత, డా. చక్రధర్, డా. మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, నరేష్, రాజేష్, ఉషారాణి, వరలక్ష్మి, మధు, రవిశంకర్, వలి, మహిత, విశ్వనాద్, దేవానంద్, ఖాజా, అల్లబకస్, రాజ్యలక్ష్మి, చంద్రశేఖర్, శివ నాథ్, భారతి, సమరసారధి, ప్రకాశ్ పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేపట్టిన సీఐ, బాబు



**సిద్ధవటం ఆగస్టు 17 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన సిద్ధవటం గ్రామ శివారులోని మూలపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు ద్విచక్ర వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేపట్టి పలు వాహనదారుల వాహనాల రికార్డును చెక్ చేయడమైనది వాహనదారులకు సూచనలు సలహాలు అందించారు ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడుతూ హెల్మెట్, వాహన పత్రాలు, లేని ద్విచక్ర వాహన దారులను తనిఖీలు చేపట్టి ఒక్కో వాహనానికి 185, రూ చొప్పున 10 ద్విచక్ర వాహనదారులకు జరిమానా విధించామని సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు అన్నారు మద్యం సేవించి వాహనం నడిపిన, ముగ్గురు వ్యక్తులు వాహనంలో వెళ్లిన కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు



**జమ్మలమడుగు, ఆగస్టు 17, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు పట్టణంలోని ఎంపీ మునిరెడ్డి కాంప్లెక్సు దగ్గర వేదిక నిర్మించి ఆదివారం కొలువు తీర్చి శ్రీకృష్ణ ప్రతిమను ఘనంగా ఊరేగించారు. మునిరెడ్డి కాంప్లెక్సు నుంచి పాత బస్టాండు, పూల మార్కెట్ మీదుగా అమ్మవారి శాలవీధి, నారపుర దేవాలయం మీదుగా తిరిగి మునిరెడ్డి కాంప్లెక్సు కృష్ణుడి వేదిక వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పుర వీధుల్లో అంగరంగ వైభవంగా జరిగింది. ముఖ్య అతిథులుగా చేనేత విభాగం రాష్ట్ర బీసీ ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, లాయర్ సూర్య పెద్దిరాజులు హజరయ్యారు.

## విద్యుత్ బకాయిలు చెల్లించండి

**దువ్వూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చింతకుంట, భీమునిపాడు, బుక్కాయి పల్లె ఎస్సీ, ఎస్టీ కాలనీలలో అధిక మొత్తంలో విద్యుత్ బకాయిలు ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని ట్రాన్స్ కో ఏఈ రాజకుమార్ తెలిపారు. నిబంధనల ప్రకారం చెల్లించవలసిన బకాయిలు గత కొన్ని సంవత్సరాలుగా అలాగే ఉన్నాయన్నారు. ఈ మూడు గ్రామాల ప్రజలు చెల్లించక పోవడంతో లక్షలాది రూపాయలు అలాగే ఉన్నాయని వీటి వసూళ్ల కొరకు సోమవారం ఈ మూడు గ్రామాల్లో విద్యుత్ సిబ్బంది స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారని బాకీ డబ్బులు చెల్లించాలన్నారు. ఇందుకు ఆయా కాలనీవాసులు, గ్రామ నాయకులు, సర్పంచులు సహకరించాలని పేర్కొన్నారు.

## పెన్నా, కుందూ ఉధృతం

### - అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ సూచన

**ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 17, ప్రభాతవార్త:**

భారీ వర్షాల కారణంగా ప్రొద్దుటూరు రాజుపాలెం మండలం నదీ పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రొద్దుటూరు డీఎస్పీ భావన సూచించారు. పెన్నా పరివాహక ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రొద్దుటూరు ఫైర్ స్టేషన్‌ను సందర్శించి అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, ఎట్టి పరిస్థితి అయినా ఎదుర్కొనుటకు సిద్ధంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో సహాకం కోసం 101, 112 లేదా 9121100702 నెంబర్లకు వెంటే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పెద్దమ్మ తల్లికి పూజలు, అభిషేకాలు

**దువ్వూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త:**



దువ్వూరుకు సమీపంలోని కేసీ కాలువ గట్టు పైన వెలసి ఉన్న శ్రీ పెద్దమ్మ తల్లికి శ్రావణమాసంలో పూజలు, అభిషేకాలు, గురకలు నిర్వహించారు. పెద్దమ్మ తల్లికి ఇష్టమైన ఆదివారం రోజున గ్రామంలోని మహిళలు అందరు కలిసి వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లికి పూజలు, అభిషేకాలు, మంగళ హారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులు పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లి విగ్రహం వద్ద ప్రత్యేక అలంకరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దువ్వూరులోని మహిళలు, పెద్దలు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ తీగలు..



**ముద్దనూరు. ఆగస్టు17. ప్రభాతవార్త:**

మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని స్థానిక రైల్వే గేటు సమీపలో జెండా మాను వీధిలో విద్యుత్ తీగలు క్రిందికి వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో ఇరువైపులా సైడ్ కాలువ నిర్మాణం చేపడుతుండడంతో ద్విచక్ర వాహనదారులు ఈ రహదారి లోనే ప్రయాణం కొనసాగిస్తుంటారని, వర్షాలు పడుతుండడంతో ఇప్పుడు ఏ ప్రమాదం పొంచి వస్తుందోనని స్థానిక ప్రజలు భయాందోళన చెందుతున్నారు. విద్యుత్ అధికారులు స్పందించి ప్రమాదం జరగక మునుపే విద్యుత్ తీగలను సరిచేయాలని స్థానిక ప్రజలు, ద్విచక్ర వాహనదారులు కోరుతున్నారు.

## మంత్రిని కలిసిని బిజెపి మండల నాయకులు



మంత్రి సత్యకుమార్‌ను కలిసిన బిజెపి నాయకులు

**కురబలకోట, ఆగస్టు 17 ప్రభాతవార్త :**

నియోజకవర్గ కేంద్రమైన తంబళ్ళపల్లె ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్ యాదవ్‌కు బిజెపి నాయకులు వినతిపత్రం సమర్పించారు. హార్సిలీహిల్స్‌కు విచ్చేసిన మంత్రికి కురబలకోట మండల బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలసి శాలువతో సన్మానించారు. ఈ మేరకు మంత్రి దృష్టికి సమస్యను తీసుకువచ్చారు. మంత్రిని మొదట మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం బిజెపి పార్టీ పటిష్టతను గురించి నాయకులు గ్రామాల్లో పర్యటించి కృషి చేయాలన్నారు. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం సాధించిన విజయాలు, అభివృద్ధిని గురించి ప్రజలకు వివరించాలని మంత్రి నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జీవిఐసి సంస్థల చైర్మెన్ ఎన్‌వి.రమణారెడ్డి, మండల నాయకులు తిరుమలపాలడైరి కరుణాకర్‌రెడ్డి, రాజారెడ్డి, గుణశేఖర్‌రెడ్డి, ప్రసన్నకుమార్, మణి, మాధవరెడ్డి, రహీంబాషా తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారికి ప్రత్యేకపూజలు

**రామసముద్రం ఆగస్టు 17 ప్రభాతవార్త**



మండలంలోని దిన్నిపల్లె సమీపంలోని కొండపై వెలిసిన గెవితిమ్మ రాయ స్వామి ఆలయంలో ఆదివారం ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బట్టర్ స్వామివారికి ఉదయం ఆలయ శుద్ధిచేసి పలు రకాల పుష్పములతో అలంకరణ చేసి అర్చనలు అభిషేకాలు నిర్వహించి.రెడ్డి వారి గౌనివారి కుటుంబ సభ్యులకు దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆర్.వి శ్రీనివాస్ గౌడ్ దంపతులకు ఆలయ అర్చకులు కులశేఖర్ ఆశీర్వదించి వేదమంత్రాలతో దీవించి స్వామివారిని దర్శనం కల్పించారు. స్వామిని దర్శించుకున్న ఆర్. వి సోమశేఖర్ గౌడ్, కిట్టే గౌడ్, భాస్కర్ గౌడ్, రాజశే ఖర్ గౌడ్, బాబు, మంజునాథ్ గౌడ్, భరత్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుడి అభివృద్ధి కొరకు ఆర్థిక సహాయం



**గాలివీడు, ఆగస్టు 17(ప్రభాతవార్త):**

మండలంలోని గోరాన్‌చెరువు గ్రామంలోని బండివాండ్లపల్లి ఎస్టీ కాలనీ శ్రీ కోదండ రామస్వామి ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొని గుడి అభివృద్ధి కొరకు మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా రూ.50 వేలు ఆలయ నిర్వాహకులకు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు టీడీపీ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి విరాళం ఇచ్చారు.

## నూతన రామాలయం ప్రారంభం



**గాలివీడు, ఆగస్టు 17(ప్రభాతవార్త):**

గాలివీడు మండలం గోరాన్‌చెరువు గ్రామంలో బండివారిపల్లి ఎస్టీ కాలనీలో నూతనంగా నిర్మించబడిన రామాలయం ప్రారంభోత్సవానికి మండల అధ్యక్షుడు యదుభూషణ్‌రెడ్డి ప్రారంభించారు. ఆయనతో పాటు మాజీ ఎంపీటీసీ చిన్నరెడ్డి, దాదినేని వెంకటాద్రి, రమేష్‌కుమార్‌రెడ్డి, దాసరి మధుసూదన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, బండి కృష్ణారెడ్డి, శివగంగిరెడ్డి, అన్నారెడ్డి, సుధాకర్‌రెడ్డి, బ్రహ్మానం దరెడ్డి, రామచంద్రారెడ్డి, రామమోహన్‌రెడ్డి, గోపాల్, ఆర్‌టీఐ మండల అధ్యక్షు డు బండి అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి తీర్థప్రసాదాలు అందించారు.

## ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పండ్లు పంపిణీ

**సుండుపల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త :**

ఏపీయూడబ్ల్యూజే (పాత్రికేయుల సంఘం) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని చిన్న పిల్లల వైద్యశాల, బస్టాండ్ వద్ద ఏపీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షుడు యూసుఫ్ ఆధ్వర్యంలో ఆదివారం పండ్లు పంపిణీ చేయడం జరిగింది. పాత్రికేయుల సంక్షేమానికి గత 69 సంవత్సరాల నుండి అలుపెరగని పోరాటం చేస్తున్న ఏపీయూడబ్ల్యూజే సంఘం సేవలను పాత్రికేయులు ఆదర్శంగా తీసుకోవాలని సంఘ నాయకులు తెలిపారు. పాత్రికేయులకు అండగా ఏపీయూడబ్ల్యూజే ఉందని అలాంటి సంఘంలో సభ్యులుగా పనిచేయడం సంతోష్ దాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు, వైద్యాధికారి పాల్గొన్నారు.

